మెరుగైన వైద్య సేవలందించాలి

మెట్‌పల్లి: దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి

మెట్‌పల్లి/రాయికల్, ఆగస్టు 17: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి సూచించారు. రాయికల్, మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానలను శనివారం ఆయన తనిఖీ చేశారు. దవాఖానల్లో రికార్డులు, మందుల స్టాక్ వివరాలను పరిశీలించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో ఉండి వైద్యసేవలందించాలని సూచించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్ రెడ్డి, రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీడీవో చిరంజీవి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ఏవో బదిలీ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 17: మెట్‌పల్లి మండల వ్యవసాయాధికారి షాహిద్ అలీ మేడిపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఇబ్రహీంపట్నం ఏవో దీపికను మెట్‌పల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రుణమాఫీ పేరిట కాంగ్రెస్ కొత్త నాటకం

మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

కథలాపూర్, ఆగస్టు 17: రైతులకు రూ. 2 లక్షలు పంట రుణ మాఫీ మాఫీ చేస్తామని నెలల తరబడిగా ప్రకటనలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి మండిపడ్డారు. కథలాపూర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే, మూడు విడుతల్లో కేవలం 20 లక్షల మందికి రుణమాఫీ చేసి సీఎం రేవంత్‌రెడ్డి సంబురపడిపోతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడువులోగా రుణమాఫీ చేయని సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును రాజీనామా కోరే హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు సకాలంలో రైతుబంధు ఇచ్చామని, కాంగ్రెస్ హయంలో రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు క్యాంపు ఆఫీస్‌పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడడం దారుణమన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు కల్లెడ శంకర్, వర్ధినేని నాగేశ్వర్ రావు, గుండారపు గంగాధర్, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, జవిడి ప్రతాప్‌రెడ్డి, సోమ దేవేందర్‌రెడ్డి, నాంపెల్లి లింబాద్రి, శేఖర్‌రెడ్డి, తీట్ల శంకర్, ఎండీ రఫీ, రమేశ్, ప్రిన్స్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చౌదరి, గంగారెడ్డి, తిరుజానీ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల అర్బన్: పట్టణంలో నిరసన ర్యాలీ తీస్తున్న వైద్యులు, తదితరులు

కోరుట్ల: కోరుట్ల పట్టణంలో నిరసన తెలుపుతున్న వైద్యులు

వైద్యుల నిరసన

మెట్‌పల్లి/రాయికల్/కోరుట్ల/జగిత్యాల అర్బన్/కొడిమ్యాల, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనను ఖండిస్తూ మెట్‌పల్లి పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ తీశారు. అనంతరం దోషులను శిక్షించాలని ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ర్యాలీలో వైద్యుడు రాంచంద్రారెడ్డి, ఐఎంఏ సభ్యులు గంగాసాగర్, ఆనంద్‌బాబు, రవి, శ్వేత, సవిత, వైద్యులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఐఎంఏ రాష్ట్ర నాయకుడు డాక్టర్ అనూప్‌రావు, పట్టణాధ్యక్షుడు రేగొండ రాజేశ్, ప్రధాన కార్యదర్శి కటుకం జగదీశ్వర్, ప్రతినిధులు వేముల రవికిరణ్, దిలీప్‌రావు, బోగ శంకర్, సంపత్‌కుమార్, మహదేవ్, పసునూరి మనోజ్‌కుమార్, అన్వేష్, ఇంద్రనీల్, వైద్యులు స్వీతి అనూప్, శ్రీలత, అనురాధ జగదీశ్వర్, ప్రియాంక, గీతా ఇంద్రనీల్, శృతి, దీప్తి, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి, చైతన్యసుధా, వినోద్, తదితరులు పాల్గొన్నారు. రాయికల్ ప్రభుత్వ దవాఖానలో వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు శశికాంత్, సతీశ్, శ్రీకాంత్, ఉదయ్, రజిత, తేజస్విని, వాణి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాలలోని ఐఎంఏ హాల్‌లో వైద్యులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మద్దతు ప్రకటించారు. అనంతరం వైద్యులతో కలిసి పట్టణంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ సురేశ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజయ్, వైద్యులు, డెంటల్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ తీశారు.

విద్యాసంస్థల్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

మల్యాల/మేడిపల్లి/కోరుట్ల/కోరుట్ల రూరల్/మేడిపల్లి/జగిత్యాల రూరల్/మెట్‌పల్లి రూరల్/కథలాపూర్/మారుతీనగర్, ఆగస్టు 17: మల్యాల మండల కేంద్రంలోని వాగ్దేవి, ఎస్‌జీఆర్, లాస్య, సాయిశ్రీ పాఠశాలల్లో శనివారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి మండలం కొండాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు సత్తర్ ఖాలిద్, వేణుగోపాల్, మల్హాల్ రావు, నరేందర్, ఉపాధ్యాయులు చంద్రప్రకాశ్, రాజేందర్, నర్సయ్య, దయాకర్, నరేశ్, రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు రత్నాకర్‌చారి, గణేశ్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఇక్కడ నాయకులు వెంకటేశ్, చందు, జయప్రకాశ్, ఉదయ్, అర్జున్, నితిన్, ధనుష్, మీతిలేశ్, శివ, రోహిత్, ఆకాశ్, తదితరులున్నారు. కోరుట్ల మండలం కల్లూరు గ్రామ శివారులోని ప్రజాపిత బ్రహ్మకుమారి నిలయంలో బ్రహ్మకుమారిలు లయన్స్‌క్లబ్ సభ్యులకు రాఖీలు కట్టారు. జోగిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఆయా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ సభ్యులు మహేందర్, నరేంద్ర, జగపతి రెడ్డి, ప్రవీణ్, చంద్రప్రకాశ్, ప్రవీణ్‌కుమార్, కిశోర్, మధు, కృష్ణప్రసాద్, రవీందర్, నారాయణగౌడ్, రాజేశ్, ప్రశాంత్, అంబేద్కర్, నర్సింలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మేడిపల్లిలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్, డైరెక్టర్లు కుందారపు జితేందర్, నాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు. జగిత్యాలలోని తపోవన్ హైస్కూల్, అంతర్గాంలోని పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, కరస్పాండెంట్ శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో ఆర్ఎస్ఎస్ నాయకులు బాలకృష్ణ, రమేశ్, బీజేపీ మండలాధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, రాజేశ్, రాజేందర్, సత్తక్కపల్లిలో హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం బొమ్మెన, సిరికొండ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని చావిడి వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరసన

సారంగాపూర్, ఆగస్టు 17: బీర్‌పూర్ మండలం చర్లపల్లి గ్రామంలో మట్టి రోడ్డు బురదమయంగా మారి రాకపోకలకు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, శనివారం గ్రామంలోని యువత బురదరోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. యూత్ సభ్యులు రాజేశ్, శ్యామ్ సుందర్, అజిత్, వినోద్, సాగర్, సాయి, గణేశ్, సురేశ్, ప్రేమ్, నరేశ్, తదితరులున్నారు.

నూతన కార్యవర్గం

సారంగాపూర్, ఆగస్టు 17: బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం టీపీటీఎఫ్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌడుగు మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా కడారి ప్రకాశ్, ఉపాధ్యక్షులుగా సుజాత, చుక్కయ్య, కార్యదర్శులుగా సత్యనారాయణ, శ్రీలత, పద్మ, కౌన్సిలర్లుగా నాగభూషణం, గౌడుగు రఘుపతి యాదవ్, ఎడ్ల గోవర్ధన్, ఆర్మురి భీమరాజం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాచమల్ల మహేశ్, పరిశీలకుడిగా రాజిరెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సంబురాలు

సారంగాపూర్, ఆగస్టు 17: బీర్‌పూర్ మండలం మంగెళ గ్రామ పంచాయతీ పరిధిలోని గొండుగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంపై శనివారం ఆదివాసీలు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిక్రమ్ భీంరావు, గ్రామ ప్రత్యేక సలహాదారు డాక్టర్ తొడుసం రాజు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు పుర్క రాంచందర్, కార్యదర్శి రవి, ఆర్క భీం, పెంద్రం జలపతి, చిక్రమ్ శ్రీనివాస్, లక్ష్మణ్, సీతారం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే, బీర్‌పూర్ మండలంలోని ఇందిరానగర్ కాలనీ, గొండుగూడెం కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు అవుతుండడంతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆయా గ్రామాల నాయకులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వెల్గటూర్, ఆగస్టు 17: కోటిలింగాల మాజీ ఉప సర్పంచ్ పొరండ్ల శ్రీనివాస్ తండ్రి లింగయ్య ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కృష్ణారెడ్డి, మూగల సత్యం, జుపాక కుమార్, నక్క రవితేజ, పెద్దూరి భరత్‌కుమార్ తదితరులున్నారు.

ఇండ్ల స్థలాల మంజూరుకు కృషి

జగిత్యాల, ఆగస్టు 17: జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు మంజూరు చేసేలా తమవంతు కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో జర్నలిస్టులు చేపట్టిన దీక్షకు శనివారం ఆయనతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌మార్ మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటామని తెలిపారు. దీక్షలో ఐజేయూ జాతీయ సభ్యులు సురేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ఆగస్టు 17: కొండగట్టు అంజన్న ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు ప్రధాన ఆలయంలో ఆంజనేయస్వామితో పాటు లక్ష్మీ అమ్మవారు, వేంకటేశ్వరస్వామి, బేతాళస్వామి, రామాలయం, సీతమ్మ కన్నీటి ధార, బొజ్జపోతన, మునిగుహలు, కొండల రాయుడి పాదుకల ముద్రలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు లక్ష్మీనారాయణ, మంచిర్యాల జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు, కలెక్టర్ సత్యప్రసాద్ కుటుంబ సభ్యులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అశోక్, ఏఎస్ఐ రమణారెడ్డి, స్థానాచార్యులు కఫీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు, ఆర్ఐ తిరుపతి పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ అందజేత

కొడిమ్యాల, ఆగస్టు 17: చెప్యాల ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థులు సాల్వాజి మధుసూదన్‌రావు, గుగ్గిల్ల జనార్దనాచారి, గుగ్గిల్ల శాంతి రాజు శనివారం రూ.18 వేల విలువైన మైక్‌సెట్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమణారావు, కిషన్, రాము, విజయ్, సురేశ్, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభావంతుడికి సత్కారం

కోరుట్ల, ఆగస్టు 17: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన చంటి మణిరాజ్ ఇటీవల అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగం సాధించారు. శనివారం పట్టణ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఇక్కడ సంఘం నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణప్రసాద్, ఆనంద్, మహేశ్, వేణుగోపాల్, చిన్నయ్య, గంగనర్సయ్య తదితరులున్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

కోరుట్ల, ఆగస్టు 17: విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా సెక్టోరియల్ అధికారులు రాజేశ్, మహేశ్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో ఎంఈవో గంగుల నరేశం, మధుసూదన్ రావు, సీఆర్పీ మంగ కార్తీక్ పాల్గొన్నారు.

పాఠశాలల విద్యాకమిటీ సమావేశం

కోరుట్ల రూరల్, ఆగస్టు 17: యూసుఫ్‌నగర్, పైడిమడుగు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యాకమిటీ సభ్యులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు రాజేశ్, మహేశ్, ఎంఈవో నరేశం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒకటిన రెడ్డి సంఘం ఎన్నికలు

జగిత్యాల టవర్ సర్కిల్, ఆగస్టు 17: పట్టణంలో రెడ్డి జన సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు డాక్టర్ ఎడమల శైలేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉండాలన్నారు. సెప్టెంబర్ ఒకటిన సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి నరసింహా రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముస్కు గోపాల్ రెడ్డి, కోశాధికారి మల్లారెడ్డి, వెంకటరెడ్డి, నిశాంత్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, బోజిరెడ్డి, గౌతమ్ రెడ్డి, భూమరెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో శ్రావణ సందడి

ధర్మపురి, ఆగస్టు 17: ధర్మపురి క్షేత్రంలో శ్రావణ మాసం సందర్భంగా భక్తుల సందడి నెలకొన్నది. భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామి వారలను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

నర్సన్న సన్నిధిలో ప్రముఖుల పూజలు

ధర్మపురి, ఆగస్టు 17: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శనివారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ముత్యాల రాజు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ లక్ష్మీనారాయణ వేర్వేరుగా వచ్చి స్వామి వారలను దర్శించుకున్నారు. పూజల అనంతరం దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ ఇరువురికి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో వేదపండితుడు రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

జగిత్యాల, ఆగస్టు 17: వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో చాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలైన కేసులను ఆర్డీవో విచారణ జరిపారు. సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ఆర్డీవో కార్యాలయ ఏవో తఫాజుల్ హుస్సేన్, ప్రకాశ్ రావు, విశ్వనాథం, సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్ఆర్‌వో కొండయ్య, తదితరులున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

జగిత్యాల, ఆగస్టు 17: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుడు మల్యాల రాకేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ముస్లిం ఎన్నికల కమిటీ సభ్యుడికి అభినందన

జగిత్యాల, ఆగస్టు 17: జగిత్యాల సెంట్రల్ ముస్లిం ఎలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యక్ష ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన ఎలక్షన్ కమిటీ సభ్యుడు, జగిత్యాల పాత్రికేయుడు షహెరాజ్ ఉద్దీన్ మొసిన్‌ను శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి, సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ ముస్లిం కమిటీ ఎలక్షన్ కమిషనర్ మహమూద్ అలీ అఫ్సర్, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

జగిత్యాల రూరల్, ఆగస్టు 17: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు మహిళా చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచరిత, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయవాది లక్ష్మణ్, సఖీ లీగల్ కౌన్సిలర్ లావణ్య, సాధికారత కేంద్రం టీమ్ సభ్యురాలు అశ్విని, జెండర్ స్పెషలిస్టు గౌతమి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు సర్వాయి పాపన్న జయంతి

జగిత్యాల రూరల్, ఆగస్టు 17: జగిత్యాల పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

నాణ్యమైన విద్యనందించాలి

సారంగాపూర్, ఆగస్టు 17: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎంఈవో భీమయ్య సూచించారు. అర్పల్లి ఎంపీపీఎస్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మండల ప్రత్యేకాధికారి బాధ్యతల స్వీకరణ

రాయికల్, ఆగస్టు 17: మండల ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డిని నియమించగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

వరద కాలువలో నుంచి ట్రాక్టర్ వెలికితీత

మల్యాల, ఆగస్టు 17: రాంపూర్ గ్రామ శివారులోని వరద కాలువలో గ్రామానికి చెందిన దున్నపోతుల మహేశ్ ట్రాక్టర్ ట్రాలీతో సహా గురువారం పడిపోయిన విషయం తెలిసిందే. కాగా, ఇరిగేషన్ అధికారులు శుక్రవారం సాయంత్రం నుంచి వరద కాలువలోని నీరు దిగువకు వదిలి నీటి మట్టాన్ని తగ్గించడంతో ట్రాక్టర్‌ను బయటకు తీశారు.

మూడో విడుత రుణమాఫీ

కోరుట్ల రూరల్, ఆగస్టు 17: మండలంలో సుమారు 1000 మంది రైతులకు మూడో విడుతలో రూ. 2 లక్షల రుణమాఫీ అయినట్లు మండల వ్యవసాయాధికారి నాగమణి శనివారం తెలిపారు. రుణమాఫీ కాని వారు ఏఈవోలను సంప్రదించి, వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మేడిపల్లి, ఆగస్టు 17: భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామానికి చెందిన పల్లెపు వెంకటికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 24 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, శనివారం నాయకులు లబ్ధిదారుకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దువ్వాస గంగాధర్, పుట్ట రాజేందర్, సురకంటి రాజరెడ్డి, లింగంపల్లి గంగారాజం, శ్రీకాంత్, జగిడి రాజరెడ్డి, పంబాల శంకర్, ఎల్లయ్య, ఆవ రమేశ్, రాజేందర్, అజయ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

రాయికల్, ఆగస్టు 17: రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన కండ్లి పోచయ్య(76) ఈనెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. పోచయ్య మనవడు దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డీఏవోకు వినతి

మెట్‌పల్లి, ఆగస్టు 17: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మెట్‌పల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డీఏవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ అల్లూరి మహేందర్‌రెడ్డి, నాయకులు గోపిడి అక్కపెల్లి, జరుపుల దేవదాస్, కాటిపెల్లి మోహన్‌రెడ్డి, గోపిడి వెంకట్‌రెడ్డి, సుంకర ప్రసాద్, ఆడెపు రమణ, రేండ్ల రమేశ్, మామిడి సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 17: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. రెండు లక్షలు రుణమాఫీ చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగ్గసాగర్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో డిసెంబర్ 9న ఏకకాలంలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మోసపూరిత హామీ నిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సమావేశంలో బీజేపీ నాయకులు మారు జనార్దన్‌రెడ్డి, పీసు రాజేందర్, జంగిటి శ్రీధర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎస్ఐ బదిలీ

కోరుట్ల, ఆగస్టు 17: కోరుట్ల ఎస్ఐ కిరణ్‌కుమార్ బదిలీ అయ్యారు. జిల్లా డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచి ఎస్ఐగా పని చేస్తున్న శ్రీకాంత్ కోరుట్లకు రానున్నారు. కిరణ్‌కుమార్‌ను జిల్లా హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

LAND FOR SALE

★6.5 Acres Agriculture Land for Sale at Uddemarri (V), Mudichintalapalli (M), Medchal-Malkajgiri Dist., 9 Kms. from Shamirpet to Keesara Main Rd., Clear Title, Brokers excuse. Ph: 9542421000, 9848016513.
NT-326630

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్గిల్ చౌక్ శాఖ-20137, కోరుట్ల, జగిత్యాల జిల్లా-505326

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

బ్యాంకు నుండి దిగువ రుణగ్రహీత(లు) **శ్రీ చెదలు సత్యనారాయణ తండ్రి గంగారాం,** ఇం.నెం.2-31, చింతకుంట, కథలాపూర్-505462, ఆస్తి: ఇం.నెం.4-1-16/1 మరియు 4-1-17/1, పద్మాపురం వాడ, కోరుట్ల-505326 పొందిన రుణసదుపాయాల యొక్క అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు రుణం నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసులు చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీచేయబడినవి. అయితే, అవి అందజేయబడకుండానే వాపసు వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ నోటీస్ తేది/ NPA తేది	ఆస్తుల వివరాలు/ఎన్‌ఫోర్స్ చేయు సెక్యూర్డ్ అసెట్ల చిరునామా	బకాయి మొత్తం
1	**శ్రీ చెదలు సత్యనారాయణ తండ్రి గంగారాం,** ఇం.నెం.2-31, చింతకుంట, కథలాపూర్-505462, ఆస్తి: ఇం.నెం. 4-1-16/1 మరియు 4-1-17/1, పద్మాపురం వాడ, కోరుట్ల-505326 **NPA తేది: 29.07.2024** డిమాండ్ నోటీస్ తేది: 30.07.2024 A/c No.s: 62440560888(H/L), 62440562717 (Suraksha) 37768504069 (Top UP) 62296102366 (KCC)	రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 3379/2015, తేది: 24.06.2015 ప్రకారం **శ్రీ చెదలు సత్యనారాయణ తండ్రి గంగారాం** పేరున గల, కోరుట్ల, మున్సిపాలిటి మరియు మండలం కోరుట్ల, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా పరిషత్ కరీంనగర్ వద్ద గల, G.F.R.C.C. రూఫ్ ప్లింత్ ఏరియా 800 చ.అడుగులు మరియు F.F.R.C.C. రూఫ్ ప్లింత్ ఏరియా 800 చ.అడుగులు, 84.28 చ.మీటర్లకు సమానమైన 100.81 చ.గజాలు సైట్ విస్తీర్ణం ఇం.నెం.లు 4-1-16/1 మరియు 4-1-17/1 కలిగిన R.C.C. రూఫ్, **సరిహద్దులు: ఉత్తరం:** 15'వెడల్పు రోడ్, **దక్షిణం:** బోగ సత్తన్న ఇల్లు ఇం.నెం.4-1-15, **తూర్పు:** బోగ సత్తన్న ఖాళీ ప్రదేశం, **పశ్చిమం:** ముప్పిడి నర్సయ్య ఇల్లు ఇ.నెం.4-1-18.	30.07.2024 నాటికి రూ. 34,75,986/- (ముప్పై నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ + చార్జీలు మరియు అనుషంగిక ఖర్చులు

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టబడినవి. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించినప్పుడు) కోరబడుచున్నారు. లేనిచో సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

తేది: 30.07.2024
ప్రదేశం: కోరుట్ల

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రతిభావంతురాలికి సత్కారం

జగిత్యాల టౌన్, ఆగస్టు 17: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదివిన బాస గంగోత్రి పీజీ (వృక్ష శాస్త్ర విభాగం)లో రాష్ట్రస్థాయిలో 14వ ర్యాంక్ సాధించగా, ఆమెను ప్రిన్సిపాల్ రామకృష్ణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి చంద్రయ్య శనివారం సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కిరణ్, డాక్టర్ మల్లారం శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్, స్వరూపారాణి, పడాల తిరుపతి, డాక్టర్ శ్రీలత, జ్యోష్ణ, జమున, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఇండ్లకు పంపడం లేదని నిరసన

మెట్‌పల్లి, ఆగస్టు 17: రాఖీ పండుగకు విద్యార్థులను ఇండ్లకు పంపడం లేదని తల్లిదండ్రులు శనివారం పట్టణంలోని మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకులం (బాలురు) ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వచ్చి సముదాయించడంతో ఆందోళన విరమించారు. కాగా, ఈ విషయమై ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, తమకు ఉన్నతాధికారుల నుంచి విద్యార్థులను ఇంటికి పంపించమని ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు.

పండ్లతోటల పరిశీలన

సారంగాపూర్, ఆగస్టు 17: మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద పెంచుతున్న పండ్ల తోటలను శనివారం డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ మధన్‌మోహన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండ్ల తోటలు పెంచుతున్న వారికి డ్రిప్ మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీలత, కోటిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ ఆఫీసుపై దాడి సరికాదు

సారంగాపూర్, ఆగస్టు 17: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని శనివారం మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా కొల్ముల రమణ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఆఫీస్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాగి సత్యం రావు, బల్మూరి నారాయణ రావు, బైరి మల్లేశ్ యాదవ్, రాజు, రవీందర్, సుమన్, గంగారెడ్డి పాల్గొన్నారు.

మేడిపల్లి, ఆగస్టు 17: సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు మైనార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ గాజీపాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

కోరుట్ల, ఆగస్టు 17: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో శనివారం నిర్వహించిన పార్టీ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నాయకులు కలవేని శంకర్, చెన్న విశ్వనాథం, ఎండీ మౌలానా, సుతారి రాములు, కొక్కుల శాంత, ఎన్నం రాధ, ఉస్మాన్, అక్రమ్, రామిల్ల రాంబాబు, గోదూర్ మురళి, భూమారెడ్డి, వెన్న మహేశ్, తదితరులు పాల్గొన్నారు.